# ఆమ్లాలు మరియు క్షారాలు

## ( గేయము )

1 సైన్స్ ను నేర్చే పిల్లల్లారా
సైన్స్ ను నేర్చే పాపల్లారా
ఆమ్లక్షారముల విశేషాలను
వినరండీ మీరీ వేళ

2 ఆమ్లము రుచి మరి పుల్లగ నుండును
క్షారము రుచి మరి చేదు గదా
ఆమ్లక్షారముల గుర్తించుటకు
సూచికలున్నవి తెలియునుగా

3 ఒక్కొక్క సూచిక ఒక్కో రంగును
చూపునుగా ఆమ్లక్షారాల్లో
రంగు సూచికలు రంగును మార్చి
గుర్తించును ఆమ్లక్షారాల్ని

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

4 ఆమ్లములోన లిట్మస్ పేపరు
సాధారణంగా ఎరుపు గదా
క్షారములోన లిట్మస్ పేపరు
నీలము రంగును చూపునుగా

5 నారింజ రంగున్న మిథైల్ ఆరంజ్
ఆమ్లములో ఎరుపగును గదా
క్షారములోన కలిసినంతనే
వర్ణము పసుపుకు మారునుగా

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

6 రంగు లేని ఫినాప్తలీన్ సూచిక
ఆమ్లములో రంగు చూపదుగా
క్షారములోన వేసినంతనే
పింకు రంగుకు మారునుగా

7 ఆమ్లక్షారముల్లో వాసన మారే
సూచికలున్నవి తెలుసునుగా
ఉల్లిపాయ - లవంగపు నూనెలు
సువాసన సూచికలేగా

8 ఆమ్లంతో చర్య నొంది హైడ్రోజన్
వాయువు నిచ్చును లోహాలు
చర్యాశీలత అధికంగా గల
లోహాలకే యిది సాధ్య మగు

9 కార్బోనేట్లు బై కార్బోనేట్లతో
ఆమ్లం చర్యను పొందునుగా
కార్బన్ డై ఆక్సైడు వాయువును
విడుదల చేయును గురుతేగా

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

10 మండే పుల్లను టప్ మని ఆర్పితే
హైడ్రోజన్ అని తెలియునుగా
సున్నపుతేటను కార్బన్ డయాక్సైడ్
పాలలా తెల్లగా మార్చునుగా

11 అలోహ ఆక్సైడ్ నీటిలో కరిగితే
ఆమ్లాలు ఏర్పడును గదా
ఆమ్లాల జల ద్రావణాలు వి
ద్యుత్తు వాహకత చూపునుగా

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

12 చాల లోహాల ఆక్సైడ్లు నీటిలో
కరిగితే క్షారాలేర్పడుగా
క్షారాల జల ద్రావణాలు వి
ద్యుత్తు వాహకత చూపునుగా

13 ఆమ్లాలు క్షారాలు నీటిలో కలిసిన
అధికంగా ఉష్ణం వెలువడును
ఉష్ణ మోచక చర్య యిది కనుక
పలు జాగ్రత్తలు అవసరము

14 నేరుగ నీటిని ఆమ్లములోన
కలుపుట మరి యిక తగదు గదా
ఎక్కువ పాళ్ళలో నీటిని తీసుక
చుక్కలుగా ఆమ్లం కలుపవలె

15 ఆమ్లాన్ని నీటిలో కలిపిన మీదట
విలీన ఆమ్లం ఏర్పడుగా
విలీన ఆమ్లక్షారములకును
గాఢత తక్కువ గురుతేగా

ignitephysics.weebly.com

16 ఆమ్లము క్షారము చర్య జరిపితే
లవణము నీరు ఏర్పడుగా
సాధారణంగా యిట్టి చర్యను
తటస్థీకరణం అందురుగా

17 తటస్థీకరణం జరిగేటప్పుడు
శక్తి ఉష్ణముగ వెలువడుగా
వెలువడిన ఆ ఉష్ణ శక్తిని
తటస్థీకర ణోష్ణమందురుగా

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

18 సార్వత్రిక ఆమ్ల క్షార సూచికను
పి.హెచ్. ద్రావణ మందురుగా
సూచిక తేల్చేడి బలముల స్థాయిని
పి.హెచ్. స్కేలుతో కొలిచెదరు

19 సున్న నుండి పద్నాలుగు వరకు
పి.హెచ్. విలువలు వ్యాపించు
ఏడుకు తగ్గితే ఆమ్లమేనట
ఏడును దాటితే క్షారమే కదా

20 సున్నకు దగ్గర పి.హెచ్. విలువ
బలమైన ఆమ్లాన్ని చూపునుగా
బలమైన క్షారపు పి.హెచ్. విలువ
పద్నాలుగు దగ్గర ఉండునుగా

21 పి.హెచ్. విలువ ఏడుగ ఉంటే
ఆమ్లము గాదు క్షారము గాదు
ఆ రెండింటి లక్షణ సమమై
తటస్థమయిన పదార్థము

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

22 లవణాలన్నవి మూడు రకములు
ఆమ్లము క్షారము తటస్థము
సమ బల ఆమ్ల క్షారముల వల్ల
తటస్థ లవణం ఏర్పడును

23 బలమైన ఆమ్లం బలహీన క్షారం
కలిసిన ఆమ్ల లవణమగు
బలహీన ఆమ్లం బలమైన క్షారం
కలిసిన క్షార లవణమగు

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

24 జీవము గల్గిన ప్రాణులు అన్నీ
పి.హెచ్. తో ప్రభావితమగును
ఆమ్ల వర్షము వలన నదులలో
జల చరములు హతమగును

25 పళ్ళ మధ్య లో మిగిలిన ఆహారం
బ్యాక్టీరియాచే ఆమ్లమగు
నోటిలో పి.హెచ్. విలువ తగ్గితే
దంత క్షయము ప్రారంభమగు

26 జీర్ణాశయములో ఎసిడిటీ పెరిగితే
ఎంటాసిడ్ బిళ్ళ వాడవలె
అందలి బలహీన క్షారము కడుపులో
ఆమ్లాన్ని తటస్థ పరచునులే

27 పి.హెచ్. విలువ తగ్గిన పెరిగినా
మట్టిలో మొఒక్కలు పెరగవుగా
మొక్కలు ఏపుగ పెరగాలంటె
మట్టి పి.హెచ్. సమమవ్వవలె

ignitephysics.weebly.com

28 ఆత్మ రక్షణలో మొక్కలు కీటకాలు
ఆమ్లమును సిద్ధపరచుకొను
తమపై దాడి చేసిన వారిపై
ఆమ్లము చల్లి తప్పుకొను

29 వంటిట్లో వాడే ఉప్పును మనము
సోడియం క్లోరైడ్ అంటాము
బేకింగ్ సోడా వాషింగ్ సోడాలు
దీని నుండియే తయారగు

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

30 సోడియం క్లోరైడ్ జల ద్రావణాన్ని
విద్యుత్ విశ్లేషణ చేస్తే
క్లోరో ఆల్కలీ ప్రక్రియ నందు
కాస్టిక్ సోడా ఏర్పడును

31 స్లేక్ డ్ లైములో క్లోరిన్ గ్యాసును
పంపిన బ్లీచింగ్ పౌడర్ వచ్చు
వస్త్ర కాగితం పరిశ్రమలలో
విరంజనకారిగ వాడవచ్చు

32 త్రాగే నీటిలో క్రిములను చంపుట
బ్లీచింగ్ పౌడర్ ఘనత గదా
క్లోరోఫాము తయారీలో దీనిని
విరివిగను మరి వాడుదురు

33 బేకింగ్ సోడాను టార్టారికామ్లంతో
కలిపిన బేకింగ్ పౌడరగు
మెత్తగ స్పాంజిలా కేకులు చేయుటకు
బేకింగ్ పౌడరు వాడవచ్చు

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

34 అగ్ని మాపక యంత్రాలల్లో
బేకింగ్ సోడాను వాడుదురు
గాయాలను కుళ్ళకుండ జేయుటకు
యాంటి సెప్టిగ్గా వాడుదురు

35 వాషింగ్ సోడా రసాయన నామం
సోడియం కార్బోనేటు గదా
సబ్బుల గాజుల పరిశ్రమలలో
దీనికిదే మరి సాటి గదా

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

36 శాశ్వత నీటి కాఠిన్యతకు
వాషింగ్ సోడా విరుగుడుగా
బోరాక్సు వంటి పదార్థాల
తయారీలో అనుఘటకముగా

37 లవణం లో ఉన్న నీటి అణువులను
స్ఫటిక జలము అని అందురుగా
వేడి చేసిన వెంటనే నీరు
ఆవిరి అయ్యి పోవునుగా

38 కాపర్ సల్ఫేట్ స్ఫటిక లవణము
నీలము రంగులో ఉండునుగా
వేడి చేసిన నీటిని కోల్పోయి
తెల్లని వర్ణము వచ్చునుగా

39 జాగ్రత్తగ జిప్సాన్ని వేడి చేస్తే
ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఏర్పడుగా
నీరు తగిలితే ప్లాస్టర్ ఆఫ్ పారిస్
తిరిగి జిప్సముగ గట్టిపడు

IGNITE PHYSICS * THINK BETTER
ignitephysics.weebly.com

40 విరిగిన ఎముకలు అతికించుటకు
ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ను వాడుదురు
అలంకరణకు బొమ్మల తయారీలో
కట్టడాలలో వాడుదురు

41 ఇంటి లోనికి వేడిమి రాకుండా
రూఫ్ ను సీలింగ్ చేయుటకు
ఫంక్షన్ హాళ్ళలో అలంకరణకు
పి.ఒ.పి. బొమ్మలు చేయుదురు

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

42 సైన్స్ ను నేర్చే పిల్లల్లారా
సైన్స్ ను నేర్చే పాపల్లారా
ఆమ్లక్షారముల విశేషాలను
విన్నారమ్మా యీ వేళ

రచన
వి.నాగమూర్తి


NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com



IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com